క్లుప్తంగా

మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష

కోదాడ : పట్టణంలో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు కృషిచేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష అన్నారు. పట్టణ పరిధిలోని 30వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి సుశీల, నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, తిపిరిశెట్టి రాజు, రామినేని సత్యనారాయణ, నాగరాణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐగా ఎంపికైన నాగేంద్రబాబుకు సన్మానం



నాగేంద్రబాబును సన్మానిస్తున్న సర్పంచ్, ప్రజాప్రతినిధులు

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామానికి చెందిన నాగేంద్రబాబు నూతనంగా ఎస్‌ఐగా ఎంపికయ్యాడు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అతన్ని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కమతం కొండలు, ఉప సర్పంచ్ జింకల నాగమ్మ, గ్రామ కార్యదర్శి పూల శ్రీనివాస్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డ్రైయినేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ కృష్ణకుమారి

కోదాడరూరల్ : మండల పరిధిలోని కూచిపూడితండాలో జెడ్పీ నిధులు రూ.4 లక్షలతో చేపట్టిన డ్రైయినేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భుక్య సైదా, మాజీ సర్పంచ్‌లు బాబురావు, హాజీ, గోవిందాచారి వార్డుసభ్యులు సుక్యా, లక్ష్మణ్, బాలు, కిషోర్ ఉన్నారు.

బీరువా బహూకరణ



ప్రభుత్వ పాఠశాలకు బీరువా అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995- 96వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాలకు బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.సీతారామరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'హరితహారం'



గరిడేపల్లిలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గరిడేపల్లి : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు లక్ష్మీపురం, పొనుగోడు, కోదండపురం, గానుగుబండ తండాలతో పాటు తదితర గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులుర, ఉపాధి హామీ సిబ్బంది హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. గరిడేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, ఉప సర్పంచ్ సైదాబిరాజ్ మహ్మద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, మేకపోతుల సరిత, కొలిపాక నారాయణ, నగేష్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, వెంకన్నగౌడ్, కృష్ణశాస్త్రి, నాగరాజు, ఉపాధి కూలీలు ఉన్నారు.

చెక్కులు అందజేత



చెక్కుల పంపిణీ చేస్తున్న సర్పంచ్ గోవింద్

మఠంపల్లి : మండలంలోని బాదావతండా గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా సంపూర్ణ పారిశుద్ధ్యానికి గాను నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ ధారావత్ గోవింద్‌నాయక్ తెలిపారు. మంగళవారం గ్రామ పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు ఎస్‌బీఎం చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. ఉపసర్పంచ్ బాలునాయక్, వార్డుసభ్యులు మాన్యానాయక్, బుజ్జి సీతారామ్‌నాయక్, పార్వతీపొండు, భారతీశ్రీను, రమేష్, ఖుస్నా, నగేష్, రాయసెల్, శ్రీను, ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాలయాలు, వివిధ సంఘాల కార్యాలయాల ఆవరణల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే పద్మావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష తదితరులు



హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



కోదాడ : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



హుజూర్‌నగర్ : ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ జగదీష్‌రెడ్డి



హుజూర్‌నగర్ : కోర్టులో జెండా ఎగురవేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి మారుతిప్రసాద్



చిలుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ప్రశాంతి



కోదాడరూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కవిత



పాలకవీడులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీదేవి



గరిడేపల్లిలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పెండెం సుజాత



హుజూర్‌నగర్‌రూరల్ : వేపలసింగారంలో..



మఠంపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు



నేరేడుచర్ల : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ జయబాబు



మునగాల : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ



నడిగూడెం : జాతీయ గీతం ఆలపిస్తున్న ఎంపీపీ జ్యోతి, అధికారులు, తదితరులు



మేళ్లచెరువు : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ పద్మ, తదితరులు



నేరేడుచర్ల: వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ నాగండ్ల శ్రీధర్



మోతె : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఇండ్ల ధనమూర్తి



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ఎలక బిందు



మఠంపల్లి : మట్టపల్లి వేద పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న గురువులు, విద్యార్థులు



హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్‌పర్సన్ అర్చన



హుజూర్‌నగర్ : ఏఎంసీ కార్యాలయంలో..

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి



నిఖిల్ సాయిని సన్మానిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

కోదాడరూరల్ : విద్యార్థులు దాతల ప్రోత్సాహంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని కూచిపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన ఐదుగురు విద్యార్థులకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రూ.15వేల నగదును అందజేసి మాట్లాడారు. భువనగిరి సీఐ శెట్టి సుధీర్‌కృష్ణ, తాను కలిసి ప్రతిఏడాది ఉత్తమ విద్యార్థులకు నగదు అందజేసి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 10వ తరగతిలో మండల టాపర్‌గా నిలిచి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన నిఖిల్ సాయితో పాటు తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, అబ్దుల్ నబీ, మిర్యాల నాగేశ్వరరావు, కొండమ్మ, బాబురావు, చాప తిరపతయ్య హెచ్‌ఎం సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

17న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా మహాసభ

నడిగూడెం : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేపూరి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ పందిటి నవీన్‌కుమార్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు దున్నా వంశీ, నమృత్, మధు, కిరణ్, ఈశ్వర్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, మానసిక వికలాంగులకు మంగళవారం అనంతగిరి మండలం మొగలాయికోటకు చెందిన వాచేపల్లి ఉదయ్‌కిరణ్‌రెడ్డి మిత్ర బృందం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్‌రెడ్డి మిత్రులు, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, సరస్వతి, పూలమ్మ పాల్గొన్నారు.

అధికారులకు ఉత్తమ అవార్డుల ప్రదానం



కోదాడ : ప్రశంసాపత్రం అందుకుంటున్న మహేశ్వరరెడ్డి



హుజూర్‌నగర్ : ప్రశంసాపత్రం అందుకుంటున్న డాక్టర్ దశరథ్



గరిడేపల్లి : ప్రశంసాపత్రం అందుకుంటున్న లవకుమార్

కోదాడ : విధుల పట్ల అంకిత భావంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను కోదాడ మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డికి జిల్లా ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

దశరథ్‌కు ఉత్తమ డాక్టర్ అవార్డు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌డాక్టర్ దశరథ్ ఉత్తమ డాక్టర్ అవార్డు వరించింది. మంగళవారం సూర్యాపేటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడానికి సహకరించిన డాక్టర్లకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

కేవీకే సీనియర్ శాస్త్రవేత్త లవకుమార్‌కు అవార్డు

గరిడేపల్లి : జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా మంగళవారం గడ్డిపల్లిలోని కేవీకే శాస్త్రవేత్త, అధిపతి బి.లవకుమార్ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. కేవీకేలో వివిధ విస్తరణ కార్యక్రమాలు, రైతులను చైతన్యం పరచడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విస్తృత కార్యక్రమాలు నిర్వహించడం, జాతీయ సంస్థల ప్రాజెక్టులను పర్యవేక్షించినందుకు గాను ఈ అవార్డు వచ్చినట్లు లవకుమార్ తెలిపారు.



హుజూర్‌నగర్ : ప్రశంసాపత్రం అందుకుంటున్న అశోక్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కు ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం జిల్లా కేంద్రంలో మంత్రి జగదీష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

క్రీడా వస్తువులు అందజేత

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని నడిగూడెం సహకార సంఘం చైర్మన్ పుట్టా రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు క్రిబ్‌కో కంపెనీ సహకారంతో రూ.25 వేల విలువైన క్రీడా వస్తువులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, క్రిబ్‌కో కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోబోటిక్ సర్జరీపై అవగాహన

హుజూర్‌నగర్ : పట్టణంలో మంగళవారం నిర్వహించిన హెల్త్ టాక్‌లో వీ9 హాస్పిటల్స్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కామిశెట్టి సతీష్‌కుమార్ రోబోటిక్ సర్జరీపై అవగాహన కల్పించారు. అనంతరం ఉచిత ఆర్థో క్యాంప్‌లో బీఎండీ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అనంత్ శేఖర్, వల్లబుదాసు క్రిష్ణగౌడ్, వీ9, గాంధీ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ప్రజావైద్యశాల నడిపి పేదలకు ఫీజు లేకుండా వైద్య సేవలు అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కొంగర దేవదాసు మరణించారు. విజయవాడలోని హాస్పిటల్‌లో గత 11 ఏళ్లుగా కోమాలో ఉన్న ఆయన మంగళవారం మృతి చెందారు. దీంతో పట్టణానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు సంతాపం తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఓజో ఫౌండేషన్ చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ సభ్యులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో దివ్యాంగురాలు గాయత్రికి 50 కేజీల బియ్యం, చౌటపల్లిలో ఇటీవల మృతి చెందిన కందుకూరి రామయ్య కుటుంబానికి రూ.5వేల నగదును మంగళవారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓజో ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ సభ్యులు గోపి, సుధాకర్, సాయిబాబా, మధు, బాబు, రవినాయక్, బాబునాయక్, బలరామ్, జిలానీ, సైదులు, చిన్ని, సైదా పాల్గొన్నారు.

'పోడు' దరఖాస్తులపై సర్వే పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలో పోడు భూముల దరఖాస్తులకు సంబంధించి సర్వేను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశించారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ, మండల స్థాయిలో అన్ని శాఖల వారీగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడుపట్టాల సర్వే పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందేవిధంగా చూడాలన్నారు. అనంతరం 17 మంది లబ్ధిదారులకు రూ. 28.61 లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. సమావేశంలో ఆర్‌డీఓ జగదీష్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు లాల్‌లక్ష్మీపురం గ్రామస్తుల సన్మానం

నేరేడుచర్ల : మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని లాల్‌లక్ష్మీపురంను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ఆ గ్రామస్తులు హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, పర్వతం పరమేష్, అనంత్ రాంబాబు, సైదులు, జానయ్య, బాణాల రాంబాబు, రామ్మూర్తి, వెంకన్న, చంద్రగిరి, అనిల్, వినోద్, సైదులు ఉన్నారు.

రోడ్డుపై వరినాటు వేసి నిరసన



గణపవరం రోడ్డులో వరి నాటు వేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

మునగాల : మండల కేంద్రంలోని గణపవరం రోడ్డు గుంతలమయంగా మారి మోకాళ్ల లోతు నీరు నిలిచింది. దీంతో మంగళవారం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై నిలిచిన బురద నీటిలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గద్దం వినోద్ మాట్లాడారు. మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేయగా సదరు కాంట్రాక్టర్ గణపవరం నుంచి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టకుండా నిలిపివేశాడని ఆరోపించారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు దేవరం శ్యామ్‌సుందర్‌రెడ్డి, సిరికొండ నవీన్, సిరికొండ రాజేష్, బాణోతు గోపి, మహేష్, ఏ.అచ్యుత్, వినయ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న రంగారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని రాంపురం ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సౌకర్యానికి వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీప్లానాయక్‌కు అందజేశారు. అలాగే పెంచికల్ దిన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దాత కట్కూరి రంగారెడ్డి తండ్రి రిటైర్డు ఉపాధ్యాయుడు సోమేశ్వర్‌రెడ్డి జ్ఞాపకార్థం స్కూల్ బ్యాగులు అందజేశారు. అదేవిధంగా మండలంలోని దాసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు అన్నపురెడ్డి లక్ష్మారెడ్డి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేరీలలిత, రమావత్, దీప్లానాయక్, పెంచికల్‌దిన్న సర్పంచ్ సుంకరి వాణి తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో గ్రామీణ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ కంకణాల మధు మంగళవారం పేదలు, అనాథలు, వికలాంగులకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పదవ తరగతిలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులు మొదటి ర్యాంకు సాధిస్తే రూ.పదివేల ప్రోత్సాహక బహుమతి అందిస్తానని ప్రకటించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రామీణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్నల్ సుంకర శ్రీనివాసరావు, సుంకర నర్సయ్య, నర్సయ్య, వెంకటేశ్వర్లు, దయాకర్, సరోజ, హెచ్‌ఎం శ్రీనివాసరావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి అంజయ్య, సుధాకర్, విద్యా కమిటీ చైర్మన్ ప్రభాకర్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

అరిబండి ఓంకారం వర్ధంతి

నేరేడుచర్ల : మండల పరిధిలోని పెంచికల్‌దిన్న గ్రామంలో గల సీపీఎం కార్యాలయంలో సీపీఎం సీనియర్ నేత అరిబండి ఓంకారం 31వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, నాయకులు మర్రి నాగేశ్వర్‌రావు, అల్వాల శ్రీధర్, భిక్షం, బాబురావు, వెంకటేశ్వర్‌రావు, రామారావు, రాణమ్మ, రాములమ్మ, పాండు, శ్రీను, ప్రవీణ్, మురళి తదితరులు ఉన్నారు.

లక్ష్మయ్యకు నివాళి

కోదాడరూరల్ : మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు కాసాని సత్యనారాయణ తండ్రి సీనియర్ నాయకుడు కాసాని లక్ష్మయ్య (80) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్ల సీతారాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జాబిశెట్టి ప్రసాద్, నారపరెడ్డి, గోపిరెడ్డి, కోటయ్య ఉన్నారు.